# శ్రీ వైఖానస

# నిత్యోత్సవ వైభవవం

**వైఖానస ఆగమరత్న, ప్రతిష్టా బ్రహ్మ ,  స్వర్ణ కంకణ గ్రహీత,**

**టిటిడి ఉత్తమ అర్చక అవార్డ్ గ్రహీత,**

**శ్రీమాన్ శ్రీ శ్రీ శ్రీ  పి. సీతారామాచార్యులు గారి ఆశీస్సులతో**




## డా.బాలాజీ దీక్షితులు పి.వి

# భక్తిరసహంస కు సప్రేమ నమస్సులతో



**వైఖానస ఆగమరత్న, ప్రతిష్టా బ్రహ్మ ,  స్వర్ణ కంకణ గ్రహీత,**

**టిటిడి ఉత్తమ అర్చక అవార్డ్ గ్రహీత,**

ప్రియమైన నా తండ్రి మరియు గురువు

కీ!! శే **శ్రీమాన్ పి. సీతారామాచార్యులు** గారికి

**నా సాష్టాంగ ప్రణామాలు**

# ముందుమాట

శ్రీమన్నారాయణుని ఆరాధనలో అత్యంత ప్రాచీనమైన, శాస్త్రీయమైన సంప్రదాయం వైఖానస ఆగమ విధానం. ఈ విధానంలో ప్రతిరోజూ దేవాలయంలో నిర్వహించే పూజా క్రమాన్నే నిత్యార్చనం అంటారు ఇది .కేవలం ఆచారం మాత్రమే కాక, శుద్ధి–.సాత్వికతలకు ఆధారం అయిన ఆధ్యాత్మిక సాధన–శాంతి

- ఇది వేదమూలక సంప్రదాయం –ఇందులో వేదోక్త మంత్రాలతో ఆరాధన ఉంటుంది.
- ఇది అగమ శాస్త్రానుసారం – వైఖానస ఆగమం ఆధారంగా పూజా విధానం ఉంటుంది.
- ఇది శుద్ధి ప్రధానమైనది – ఆచార, దేహ, మనస్సు శుద్ధికి ప్రాధాన్యం

నిత్యార్చనలో ప్రధాన క్రమం

1. సుప్రభాత సేవ – భగవంతునికి మేల్కొలుపు
2. అభిషేకం – పంచామృతాలు, పవిత్ర జలాలతో
3. అలంకారం – వస్త్రాలు, ఆభరణాలతో శృంగారం
4. అర్చన – నామావళి, మంత్రపుష్పం
5. నైవేద్యం – సాత్విక ఆహార సమర్పణ

6. దీపారాధన – జ్యోతి ద్వారా తేజస్సు ఉపాసన
7. మంగళహారతి – సమాప్తి ఆరాధన వంటివి త్రికాలం అనగా మూడు  కాలాలో కాని షట్ కాలం అనగా ఆరు కాలాలో  కాని నిర్వహిస్తారు. అంత శక్తి లేనివారు ఏక కాలం లేక ద్వికాలాలో నిర్వహిస్తారు.

వైఖానసుడుడు నిత్యార్చన ఆలయాలలో కాని గృహంలో కాని తప్పక చేయాలని  వైఖానస ఆగమం చెపుతుంది. ఇలాచేయడం వలన

- గృహం–సమాజంలో శాంతి, సౌఖ్యం
- భక్తునిలో ఆత్మనిగ్రహం, ధ్యాన స్థైర్యం
- దేవాలయ సేవ ద్వారా ధర్మ పరిరక్షణ వంటి ఫలితాలు కలుగుతాయని మనగురువులు బోధిస్తున్నారు.

ఇలాంటి విషయాలపై సమగ్రంగా అందరూ ఆచరించే విధంగా అర్థాలతో సులభంగా తెలియజేసేదే ఈ శ్రీ వైఖానస నిత్యార్చన పుస్తకం.

## వైఖానస ఆగమం అంటే ఏమిటి?

వైఖానస ఆగమం అనేది శ్రీమహావిష్ణువు ఆరాధనకు సంబంధించిన అత్యంత ప్రాచీనమైన వైదిక ఆగమ సంప్రదాయం. ఇది కృష్ణ యజుర్వేద మూలకమైన భగవదారాధనా విధానాన్ని ప్రతిపాదిస్తుంది. ఇందులో భూ పరీక్ష, కర్షణం, శంకుస్థాపన, ఆలయ నిర్మాణం, విగ్రహ ప్రతిష్ఠ, నిత్యపూజలు, ఉత్సవాలు, యాగాలు, అర్చకుల ఆచారాలు, భక్తుల సేవా విధానం మొదలైన అంశాలను సమగ్రంగా వివరిస్తుంది. వైఖానస సంప్రదాయం ప్రకారం, భగవంతుని ఆరాధన అనేది మోక్షానికి ప్రత్యక్ష మార్గం. అందువల్ల దీనిని *భగవదారాధన శాస్త్రం* అని కూడా పిలుస్తారు.

వైఖానస ఆగమానికి ఆద్యప్రవర్తకుడు విఖనస మహర్షి.ఈయన సాక్షాత్ మహావిష్ణువు నిరంతర మనో తపస్సు (ఖననం) నుంచి ఉద్భవించాడు ,అందుకే వైఖానసులు ఆగర్భ శ్రీవైష్ణవులు , వీరికి ఇది అష్టాదశ సంస్కాములలో గర్భాదానం ద్వారా మంత్రం ,పూర్వకంగా లభించింది అందుకే వైఖానసంలో జన్మించిన స్త్రీ .పురుషులు ప్రత్యేక విష్ణు అనుగ్రహం కలిగిన వారిగా చెప్పవచ్చు వీరు సులభంగా విష్ణుపదం చేరటానికిభక్తులను సులభంగా విష్ణు , అనుగ్రహం అందునట్లు విఖనస మహర్షి తన శిష్యులైన భృగు మహర్షి ,మరీచి మహర్షి , అత్రి మహర్షి కశ్యప మహర్షులకు గురుపరంపర ద్వారా లభించిందే వైఖానస ఆగమం.

ఈ నలుగురు రచించిన గ్రంధాలు నేటికి వైఖానస ఆగమానికి ప్రధాన ఆధార గ్రంథాలుగా పరిగణించబడుతున్నాయి. అందుకే విఖనస మహర్షిని  కేవలం ఋషి మాత్రమే కాక, ఆలయ ఆరాధనా వ్యవస్థను శాస్త్రీయంగా రూపొందించిన ఆచార్యుడుగా గౌరవించబడతాడు.

# నిత్యోత్సవ వైభవవం

శ్రీవారి కైంకర్యాలు అంటే వైఖానస ఆగమం ప్రకారం శ్రీ వేంకటేశ్వర స్వామివారికి ప్రేమ, భక్తి, సమర్పణ భావంతో చేసే సేవలుశ్రీవైష్ణవ సంప్రదాయంలో . *కైంకర్యం* అనేది భగవంతుని ఆనందం కోసం నిస్వార్థంగా చేసే దైవసేవగా భావించబడుతుంది.

వైఖానస మహర్షి ప్రవేశపెట్టిన ఈ ఆరాధనా విధానంలో భగవంతుని మంత్ర, తంత్ర, యంత్ర, అర్చన, హోమ, నైవేద్య, ఉత్సవ రూపాల్లో నిత్య సేవ చేయడం ద్వారా భక్తులకు ధర్మం, అర్థం, కామం, మోక్షం అనే చతుర్విధ పురుషార్థాలు సిద్ధిస్తాయని పేర్కొనబడింది.

తిరుమలలో ప్రధానంగా ప్రతిరోజూ జరిగే శ్రీవారి కైంకర్యాలు:

1. సుప్రభాతం (మేల్కొలుపు)
2. ద్వారోద్ఘాటనం
3. నిర్మాల్య విసర్జనం
4. శుద్ధి (ఆలయ పరిశుద్ధీకరణ)
5. స్నపన, ఆచమనాది శుద్ధి
6. తోమాల సేవ (పుష్పాలంకరణ)
7. సహస్రనామ అర్చన
8. తొలి నైవేద్యం (బాలభోగం)
9. కొలువు

10. మధ్యాహ్న మహానైవేద్యం
11. మధ్యాహ్న అర్చన
12. సాయంకాల తోమాల
13. సాయంకాల నైవేద్యం
14. రాత్రి అర్చన
15. పవళింపు సేవ (ఏకాంత సేవ)

వైఖానస ఆగమం ప్రకారం భగవంతుని ఆరాధన "నిత్యార్చన పరమో ధర్మః" అనే సిద్ధాంతంపై ఆధారపడి ఉంటుంది. భగవంతునికి చేసే ప్రతి సేవను కైంకర్యం అంటారు. ఈ కైంకర్యాలు కాలాన్ని బట్టి నిత్య, వార, పక్ష, మాస, సంవత్సర (వార్షిక) అనే ఐదు ప్రధాన విభాగాలుగా విభజించబడతాయి.

పైన పేర్కొన బడిన నిత్య కైంకర్యాల పంచకాల విధానంగా తిరుమలలో నిర్వహిస్తుంటారు వీటిని క్రింది విధంగా సూచిస్తారు

- అభిగమనం
- ఉపాదానం
- ఇజ్యా
- స్వాధ్యాయం
- యోగం

వైఖానస ఆగమ సంప్రదాయంలో తిరుమల ఆలయంలో ఐదు బేరాలకు ప్రత్యేక కైంకర్యాలు జరుగుతాయి:

1. **ధ్రువబేరం(మూలవిరాట్)– ప్రధాన ఆరాధన.**
2. **కౌతుకబేరం (భోగ శ్రీనివాస మూర్తి)– నిత్య సేవలు, ఏకాంతసేవ.**
3. **స్నపనబేరం (స్నపన భేరం) – అభిషేకాలు.**
4. **ఉత్సవబేరం (మలయప్ప స్వామి)– ఉత్సవాలు, వాహనసేవలు.**
5. **బలిబేరం ( కొలువు శ్రీనివాసుడు) – బలి, కొలువు కార్యక్రమాలు.**

**పంచబేరాల ఆధ్యాత్మిక భావం**

| బేరం | తాత్పర్యం |
|---|---|
| ధ్రువ | నిత్య పరబ్రహ్మ |
| కౌతుక | అంతరంగ అనుగ్రహం |
| స్నాపన | శుద్ధి, శాంతి |
| ఉత్సవ | భక్తసౌలభ్యం |
| బలి | లోకరక్షణ |

**తిరుమల ఆలయం భూలోక వైకుంఠంగా భావించబడటానికి పైన తెలిపిన పంచభూతాత్మక స్వరూపంగా పరబ్రహ్మగా శ్రీనివాసుడు**

ఆనందనిలయంలో కొలువై ఉండటమే వైఖానస ఆరాధన యొక్క మూలతత్వం.

ముందుగా " ప్రతద్విష్ణుః స్తవతే వీర్యేణ
మృగో న భీమః కుచరో గిరిష్ఠాః ।
యస్యోరుషు త్రిషు విక్రమణేషు
అధిక్షియంతి భువనాని విశ్వా ॥ " మంత్రము చదువుతూ దేవాలయ ప్రదక్షిణ చేయాలి,

"ఓ వైకుంఠ ద్వారపాలకులైన జయ, విజయులారా! భక్తులకు అభయాన్ని ప్రసాదించి, శ్రీమహావిష్ణు సన్నిధిని పొందుటకు అనుగ్రహించండి." ఈ క్రింది శ్లోకం చెప్పాలి

జయ విజయ మహావీరౌ వైకుంఠద్వారపాలకౌ ।
భక్తానామభయం దత్తం విష్ణోః సన్నిధిమావహతాం ॥

" మణికం ప్రపద్యే।
ద్వారపాలకం ప్రపద్యే।
శ్రీభూదేవీ సమేత శ్రీమన్నారాయణం ప్రపద్యే। "

మంత్రముతో మణిక,సంధ్య లను నమస్కరించాలి, గడియను "నిరస్తకం రక్ష రక్ష " అను మంత్రముతో తీయాలి,

"శ్యామ్యంతు ఘోరాణి । శ్యామ్యంతు పాపాని । శ్యామ్యంత్వీతయః ॥" అను మంత్రముతో 3 సార్లు చప్పట్లు కొట్టాలి.

“హిరణ్యపాణిం ఊతయే సవితారముపహ్వయే| సచేత్తా దేవతా పదమ్ || “ అను మంత్రముతో తలుపులు తీయాలి ఈ మంత్రాన్ని సవితృదేవుని ఆహ్వానిస్తూ, శుభప్రారంభార్థం జపిస్తారు ఆతర్వాత “ భగవతో బలేన భగవతో వీర్యేణ భగవతస్తేజసా భగవతః కర్మణా భగవతానుగృహీతో భగవతానుద్యతో భగవత్కర్మ కరిష్యే||“ , “దివం వివృణోతు” మంత్రముతో లోపలి ప్రవేశించాలి అప్పుడు , వేదపండితులు బయట సుప్రభాతం ఆరంబిస్తారు లోపల .స్వామికి

“ఉద్దీప్యస్వ జాతవేదోఽఘ్నే నిర్ఋతిం మమ |
పశూన్ చ మహ్యామావహ జీవనం చ దిశో దిశః ||“ అను
మంత్రంతో

దీపప్రజ్వలన చేయాలి. భోగశ్రీనివాసునికి మేల్కొలుపు మరియు యధాస్థాన స్థాపన చేసి, ఆవుపాలు నివేదిన చేసి కర్పూర నీరాజనం చేయాలి.

ప్రధాన మంత్రాలు (ప్రచురిత)

"కౌసల్యా సుప్రజా రామ..." ఈ విధంగా మొత్తం 29 సుప్రభాత
శ్లోకాలు పఠిస్తారు ఆతర్వాత , కమలాకుచచూచుక కుంకుమతో -
నియతారుణితాతుల నీలతనో | అనే 11 శ్లోకాల శ్రీ స్తోత్రం ,

ఈశానాం జగతోస్య వేంకటపతేర్విష్ణోః పరాం ప్రేయసీం
తద్వక్షఃస్థలనిత్యవాసరసికాం తత్క్షాంతిసంవర్ధినీమ్ |

పద్మాలంకృతపాణిపల్లవయుగాం పద్మాసనస్థాం శ్రియం
వాత్సల్యాదిగుణోజ్జ్వలాం భగవతీం వందే జగన్మాతరమ్ ||

అనే 16 శ్లోకాలు ప్రపత్తి ,

శ్రియః కాంతాయ కళ్యాణనిధయే నిధయేఽర్థినామ్ |
శ్రీవేంకటనివాసాయ శ్రీనివాసాయ మంగళమ్ || 1 ||

అనే 14 శ్లోకాలు మంగళాశాసనం వంటి శ్రీ ప్రతివాది భయంకర అన్నన్ రచించిన పఠనం జరుగుతుంది. ఆతర్వాత వెన్న నివేదన చేసి హారతి విశ్వరూప దర్శనం ఇస్తారు.

ఆ తర్వాత ఆలయంలో పాత్రసుద్ధి, నిర్మల్యం తీసివేయడం, ఆలయం శుద్ధి చేయాలి, ఆతర్వాత పవిత్ర తీర్ధానికై క్రింది మంత్రం తో

"దుహతాం దివం ఇంద్రః | దుహతాం పృథివీ మహీ |
దుహతాం విశ్వభూతాని | దుహతాం సర్వదేవతాః ||" బిందె
తీసుకోవాలి ,

"విష్ణోర్నకం వీర్యాని, ప్రవోచామ్య పార్దివాని" మంత్రంతో నీటిని సీకరించాలి, సోమం రాజానం వరుణమగ్నిమన్వారభామహే | ఆదిత్యం విష్ణుం సూర్యం బ్రహ్మాణం చ బృహస్పతిమ్ || మంత్రం చెబుతూ ఆలయంలోకి ప్రవేశించాలి. ఆ నీటిలో తీర్థపుపొడి వేసి "ఇదమాప..శ్శివా ...శివతమా , మేధ్యా మేధ్య తమా, అమృతా

అమృత రసాః" అను మంత్రముతో అభిమంత్రణ చేసి, గోసూక్త పఠనం చేయాలి,

## గో సూక్తం

### ఋగ్వేదం — మండలం 6, సూక్తం 28, మంత్రాలు 1–8

ఆ గావో అగ్మన్నుత భద్రమక్రంత్సీదంతు గోష్ఠే రణయంత్వస్మే ।
ప్రజావతీః పురురుపా ఇహ స్యురింద్రాయ పూర్వీరుషసో దుహానాః ॥
౧ ॥

ఇంద్రో యజ్వనే పృణతే చ శిక్షత్యుపేద్దదాత్తి న స్వం మాషుయతి ।
భూయోభూయో రయిమిదస్య వర్ధయన్నభిన్నే ఖిల్యే ని దధాతి
దేవయుమ్ ॥ ౨ ॥

న తా నశంతి న దభాతి తస్కరో నాసామామిత్రో వ్యథిరా దధర్షతి ।
దేవాంశ్చ యాభిర్యజతే దదాతి చ జ్యోగిత్తాభిః సచతే గోపతిః సహ ॥
౩ ॥

న తా అర్వా రేణుకకాటో అశ్నుతే న సంస్కృతత్రముప యంతి తా
అభి ।
ఉరుగాయమభయం తస్య తా అను గావో మర్తస్య వి చరంతి
యజ్వనః ॥ ౪ ॥

గావో భగో గావ ఇంద్రో మ అచ్ఛాన్ గావః సోమస్య ప్రథమస్య భక్షః ।
ఇమా యా గావః స జనాస ఇంద్ర ఇచ్ఛామీద్ధృదా మనసా చిదింద్రమ్
॥ ౫ ॥

యూయం గావో మేదయథా కృశం చిదశ్రీరం చిత్కృణుథా
సుప్రతీకమ్ ।
భద్రం గృహం కృణుథ భద్రవాచో బృహద్వో వయ ఉచ్యతే సభాసు ॥
౬ ॥

ప్రజావతీః సూయవసం రిశంతీః శుద్ధా అపః సుప్రపాణే పిబంతీః ।
మా వః స్తేన ఈశత మాఘశంసః పరి వో హేతి రుద్రస్య వృజ్యాః ॥ ౭
॥

ఉపేదముపపర్చనమాసు గోషూప పృచ్యతామ్ ।
ఉప ఋషభస్య రేతస్యుపేంద్ర తవ వీర్యే ॥ ౮ ॥

ఓం శాంతిః శాంతిః శాంతిః ॥

తర్వాత అర్చకుడు స్వామి వారి పాద సేవ చేసుకోవాలి. అమావాజస్య మంత్రముతో పంచపాత్రలు శుభ్రము చేయాలి.

ఆ తర్వాత ఒక వేళ శయన సేవ ఉంటే ముందు రోజు రాత్రి పవళింపు సేవలో శయనించిన శ్రీ భోగ శ్రీనివాసమూర్తిని యథా స్థానంలో ఉంచాలి,తర్వాత స్వామి వారి ముఖాన్ని తైలంతో

మర్దన చేయడం, పాలు నివేదన వంటివి ఆచారాన్ని బట్టి నిర్వహించాలి,

పంచ పాత్రలు – 5

స్నాన పాత్ర –ఆగ్నేయంగా

అర్ఘ్య పాత్ర -నైరుతి

పాద్య పాత్ర –వాయువ్యం

ఆచమన పాత్ర ఈశాన్యం

శుద్ధ తోయ పాత్ర మధ్యలో ఒకే వేదిక పై ఉంచాలి, స్నాన పాత్రలో - వట్టి వేరు, కర్పూరం, సుఘంద తైలం, నల, ఏలకలు, లవంగాలు వాడాలి. అర్ఘ్యపాత్రలో -దర్భలు, అక్షతలు, తిల, బియ్యము, యవలు, మినుములు, కొర్రలు, తెల్ల ఆవాలు వాడాలి, ఇక పాద్య పాత్రలో- తామరలు, పొన్న, చామలు, దౌర్వ అంకురములు వాడాలి, ఆచమనం పాత్రలో - ఏలకులు, లవంగాలు, వట్టివేరు, కర్పూరం, ఆగారు చందనం వాడాలి, ఇవన్నీ దొరకడం కష్టము కాబట్టి తీర్థపు పొడి గాని తులసి దళములు వాడవచ్చు.

అర్చకుడు బ్రహ్మ మంత్రముతో హృదయంలో ఓం పరిస్తూ శిరస్సును, శిఖ అభిమర్శన చేసుకొని, రెండు హస్తముల బొటన వ్రేళ్ళతో శిరస్సునుండి పాదాలవరకు స్పృశించాలి,

ఓం సుదర్శనాయ విద్మహే
మహాజ్వాలాయ ధీమహి
తన్నో చక్రః ప్రచోదయాత్||

మరియు ఓం ప్రోం ప్రీం ప్రూం సః సుదర్శనాయ హుం ఫట్|| అను మంత్రముతో దక్షిణ హస్తమున సుదర్శన ముద్రను,

"ఓం పాంచజన్యాయ విద్మహే
పావమానాయ ధీమహి
తన్నః శంఖః ప్రచోదయాత్||"

మరియు "ఓం శంఖాయ నమః" లేదా రవిపామ్ మంత్రముతో కుడి హస్తమున శంఖ ముద్రను చూపించాలి,

ఓం అర్కాం సూర్యోఽసి దినకరోఽసి
తమోఽపహోఽసి సహస్రకిరణోఽసి
జగచ్చక్షురసి ప్రసీద |
అస్య కులస్య బుద్ధిం వృద్ధిం కురు కురు స్వాహా || మరియు

ఓం అర్కాం చంద్రోఽసి నిశాకరోఽసి
నక్షత్రపతిరసి సుధాకరోఽసి

ఔషధీగర్భోఽసి ।

అస్య కులస్య బుద్ధిం వృద్ధిం కురు కురు స్వాహా ॥

సుర్యోసి, చంద్రోసి అనే పై మంత్రాలతో రెండు కనులకు న్యాసం చేయాలి, అభురణ్యం - అంగుష్టాభ్యాంనమః అని, విధిం - తర్జనీభ్యాంయామః, యజ్ఞం-మాధ్యమాభ్యానమః, బ్రహ్మాణం - అనామికాభ్యానమః, దేవేంద్రం - కనిష్ట కాభ్యాంనమః అని స్పృశించాలి, అంతరస్మిన్నిమ మంత్రముతో బ్రహ్మను స్మరించాలి, అహమేవేదం అని ఈ పని చేయబోచున్నానని భగవంతునికి తెలియచేసి ఆపని ప్రారంభించాలి.

## నిర్మాల్య శోధనం

పూతస్తస్య మంత్రముతో నిర్మాల్యములు తీసివేసి, నీటితో శుభ్రము చేయాలి, విష్ణవేనమః అని పాదాలపై, పురుషాయనమః అని నడుముపై, సత్యాయనమః అని వక్షస్థలముపై, అచ్యుతాయనమః అని శంఖు, చక్రాలపై, అనిరుద్ధాయనమః అని శిరస్సుపై పూలు ఉంచాలి, అలాగే కౌతుక భేరం యొక్క నిర్మాల్యము తీసివేసి నమస్కరించి, అభిషేకము చేసి, వస్త్రము చుట్టి తిరిగి యధా స్థానములో ఉంచాలి, దీనిని కూడా పూలతో అలంకరించాలి.

**ధ్రువభేర పుష్పన్యాసము:** స్వామి పాదాల మధ్యలో విష్ణవేనమః అని, పాదపీఠం చుట్టూ 4 దిక్కులా తూర్పు నుండి వరుసగా ఓం పురుషాయనమః, ఓం సత్యాయనమః, ఓం అచ్యుతాయనమః, ఓం అనిరుద్ధాయనమః అని పూలు ఉంచాలి అలాగే పీఠానికి ఆగ్నేయమున - ఓం కపిలాయనమః అని, నైరుతి లో ఓం యజ్ఞాయానమః అని, వాయువ్యమున ఓం నారాయణాయనమః అని, ఈశాన్యమున ఓం పుణ్యాయనమః అని పూలు ఉంచాలి, అలాగే పీఠం 8 దిక్కులలో ఓం వరాహాయనమః, ఓం సుభద్రాయనమః, ఓం నారసింహాయనమః, ఓం ఈశితాత్మనేనమః, ఓం వామనాయనమః, ఓం సర్వోద్వహాయనమః, ఓం తివిక్రమాయనమః, ఓం సర్వవిధ్యేశ్వరాయనమః అని పూలు ఉంచాలి, అలాగే ధృవపీఠం చుట్టూ క్రింద అష్టదిక్పాలకు, 8 దిక్కులా పూలు ఉంచాలి, భూదేవికి, శ్రీదేవికి మంత్రపూతముగా పూలు ఉంచాలి.

**కౌతుకభేర పుష్పన్యాసము:** కౌతుకభేర పీఠం చుట్టూ 4 దిక్కులా తూర్పు నుండి వరుసగా ఓం సుభద్రాయనమః, ఓం హయాత్మకాయనమః, ఓం రామదేవాయనమః, ఓం పుణ్యదేవాయనమః, ఓం సర్వాయనమః, ఓం సుఖావహాయనమః, ఓం సంవాహాయనమః, ఓం సువాహాయనమః అని పూలు ఉంచాలి. కౌతుక పీఠం తూర్పున - ఓం మిత్రాయనమః, దక్షిణం-

ఓం ఆత్రయేనమః, పశ్చిమమున - ఓం శివాయనమః, ఉత్తరమున - ఓం విశ్వాయనమః, అని ఆగ్నేయమున - ఓం సనాతనాయనమః, నిరుతిన - ఓం సనందనాయనమః, వాయువ్యమున- ఓం సనకాయనమః, ఈశాన్యమున - సర్వేశ్వరాయనమః అని, పీఠం క్రింద ఇంద్రాది అష్టదిక్పాలకులు కు పూలు ఉంచాలి.

**ఉపచారములు :** స్వామివారికి ఏకాదశ ఉపచారములు (ఆసన, స్వాగత, అనుమాన, పాద్య, ఆచమన, పుష్ప, గంధ, ధూప, దీప, అర్ఘ్య, ఆచమన) గాని, అష్టోపచారములు (పాద్య, ఆచమన, పుష్ప, గంధ, ధూప, దీప, అర్ఘ్య, ఆచమన) గాని చేయాలి

**ద్వార దేవతా పూజ మరియు బలి:** దక్షిణ నిలువుకు - ఓం ధాత్రేనమః, ఉత్తర నిలువుకు- ఓం విధాత్రేనమః, గేహాళీకి - ఓం భువంగాయనమః, ఉత్తరాశికి - ఓం పతంగాయనమః, దక్షిణ కవాటమునకు - ఓం పతిరాయనమః, ఉత్తర కవాటమునకు- ఓం వరుణాయనమః అని పుష్పములు ఉంచాలి ఇలా అన్ని ద్వారాలను పూజించాలి, బలి సమర్పించే టప్పడు ఇక్కడ కూడా సమర్పించాలి.

**ద్వారపాలకులు- బలి:** గర్భాలయముకు దక్షిణం - ఓం మాణికాయైనమః, ఉత్తరం - ఓం సంధ్యాయేనమః అని, మండప ద్వారమున ధాత్రేనమః, వరుణాయనమః అని, అలాగే దక్షిణ, ఉత్తర

ద్వారములందు ఓం విఖనసేనమః,ఓం తాపసాయనమః అని పుష్పములు, బలి ఉంచాలి. అలాగే గోపుర ద్వారమున ధాత్రేనమః, వరుణాయనమః మరియు గోపుర దేవతలైన నాగరాజ, గణేశు లకు పుష్పనాలుంచి బలి సమర్పించాలి, ప్రధమా వరుణం-సోపాన మధ్యమున ఓం శ్రీ భూతాయనమః అని,ద్వితియా వరుణం-గరుడాస్థానం లో ఓం విశాయనమః అని ,ప్రాకారం కుభేర - ఈశానుల మధ్య ఓం అమితాయనమః అని పూలు,బలి ఉంచాలి.

**ఆవాహనం:** స్వామి వారికీ శ్రీ,భూ సమేతంగా ఆవాహన, అందరి దేవతలకు ఆవాహన,ఉపచారములు, అభిషేకం,అర్చన చేయాలి అలాగే నిత్యహోమము ఉన్న దేవాలయములలో నిత్యా హోమం చేయాలి,భస్మధారణ చేసి, నివేదన, హారతి సమర్పించాలి, నమస్కారములు,తాంబూలం,పుష్పాంజలి సమర్పించి సూర్యస్త్వా అనే మంత్రముతో కవాట బంధనం చేయాలి, మధ్యాహ్నము, సాయంత్రము ఆలయము తెరవవల్సి ఉంటే పై పద్ధతులు ఆచరించి తెరవాలి.

**భూతపీఠ బలి:** బలిపీఠం తూర్పు దళమున ఓం ప్రమోదాయనమః, తోయం, పుష్పం, బలిం తోయం దదామి అని వేయాలి, దక్షిణ దళమున ఓం ప్రముఖాయనమః, పశ్చిమ దళమున ఓం దుర్ముఖాయనమః, ఉత్తర దళమున ఓం అవిఘ్నాయనమః, ఈశాన్య దళమున ఓం విఘ్నకర్తేనమః అని మధ్య దళమున ఓం

ఆమోదమావాహయామి అని బలిమి, తోయం, పుష్పం సమర్పయామి అని సమర్పించాలి, భూత పీఠం దక్షిణ భాగమున పిశాచ, యక్ష, నాగేభ్యో బలిం దదామి అని సమర్పించాలి.